News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :317 | ఖమ్మం | ఆదివారం డిసెంబర్ 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అల్లు అర్జున్ A11



## 'పుష్ప 2' తొక్కిసలాట కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు

## ఏ1గా థియేటర్ యాజమాన్యం

- 'పుష్ప 2' తొక్కిసలాట కేసు... అల్లు అర్జున్‌తో సహా 23 మందిపై ఛార్జ్‌షీట్
- మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు
- థియేటర్ నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని నిర్ధారణ

:హైదరా బాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రదర్శన సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి హీరో అల్లు అర్జున్‌తో సహా మొత్తం 23 మందిని నిందితులుగా పేర్కొన్నా రు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని పోలీసులు తమ నివేదికలో నిర్ధారించారు. ఛార్జ్‌షీట్‌లో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా, హీరో అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చారు. వీరితో పాటు ముగ్గురు మేనేజర్లు, ఎనిమిది మంది బౌన్సర్ల పేర్లను కూడా నిందితుల జాబితాలో పొందుపరిచారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను కూడా ఛార్జ్‌షీట్‌లో చేర్చారు.

వివరాలు 2లో..

అభ్యంతరకర పదాలు దొర్లాయి..

## మర్యాదగా వ్యవహరిస్తా

మహిళా కమిషన్ ముందు నటుడు శివాజీ వెల్లడి



సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో మహిళల దుస్తులపై తాను చేసిన వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైన పదాలు దొర్లాయని... తన మాటల్ని వెనక్కు తీసుకుంటున్నట్లు సినీ నటుడు శివాజీ వెల్లడించారు. భవిష్యత్తులోనూ కమిషన్ నుంచి పిలుపొస్తే హాజరవుతానని తెలిపారు. ఎవరిపైనా వ్యతిరేక ఉద్దేశాలు లేవని, ఎలాంటి దుస్తులు ధరించాలన్నది వారి వ్యక్తిగత మని... ఒక తండ్రిలా నా దగ్గర ఉన్న హీరోయిన్లకు నా పిల్లలకు చెప్పినట్లు చెప్పానని వివరించారు.

వివరాలు 2లో..

పాలన, సంస్కరణలపై

## విస్తృత చర్చలు

సీఎస్‌ల జాతీయ సదస్సుపై ప్రధాని మోదీ వెల్లడి



దిల్లీ: వికసిత భారత్ లక్ష్య సాధనలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన వ్యూహాలు, విద్య, మానవ వనరులు, నైపుణ్యాభివృద్ధి, పాలన, సంస్కరణలు తదితరాలపై విస్తృత చర్చలు శనివారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ప్రభుత్వ

వివరాలు 2లో..

కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని

## జంతువులు మొరుగుతున్నాయి

- కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్
- 72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్



పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు.ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు.అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల

వివరాలు 2లో..

## 5 నుంచి ఆందోళన

- ఎంజీ నరేగా రద్దుపై రైతు చట్టాల మాదిరిగా భారీ పోరు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం
- ఇది మరో పెద్దనోట్ల రద్దులాంటిది: రాహుల్
- మోదీ సర్కారు ప్రజాగ్రహాన్ని చూస్తుందన్న ఖర్గే



యూపీయే పాలనలో తీసుకువచ్చిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (ఎంజీ నరేగా) స్థానంలో కేంద్ర సర్కారు తీసుకువచ్చిన కొత్త చట్టంపై జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. వీబీ జీ రామ్ జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని కేంద్ర సర్కారు వెనక్కి తీసుకునేలా ఈ పోరాటం కొనసాగించనుంది. శనివారం ఇక్కడి ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేతలు- సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల ఆధ్వర్యంలో జరిగిన పార్టీ అత్యున్నత విధాన నిర్ణాయక మండలి.. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఉపాధి హామీ పథకానికి మద్దతుగా నాయకులంతా ప్రమాణం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుంటామని, గ్రామీణ కూలీల హక్కులను, మహాత్మాగాంధీ పేరును కాపాడతామని

వివరాలు 2లో..

## 'గాల్లో' పరిగెత్తే చైనా రైలు

### 2 సెకన్లలోనే 700 కి.మీ గరిష్ఠ వేగం

- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా



సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుండే చైనా సరికొత్త ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. గత కొన్నేళ్లుగా హైస్పీడ్ రైలు నెట్‌వర్క్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించిన బీజింగ్.. తాజాగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన మ్యాగ్లెవ్ రైలును పరీక్షించింది.

వివరాలు 2లో..

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి...
## 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?



- నూతన సంవత్సరం, పండుగ సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్న
- డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి అవసరమన్న బండి సంజయ్
- 2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ

డ్రగ్స్ కేసుల నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

వివరాలు 2లో..



## ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

గత భారాస ప్రభుత్వం ప్రజల్ని తాకట్టుపెట్టి రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేస్తే.. నేటి ఇందిరమ్మ ప్రభుత్వం వనరుల్ని ప్రతి ఒక్కరికీ పంచుతూ, ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో మన వనరులను మనమే వాడుకోవచ్చని విన్నవిస్తే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కోనాయిగూడెంలో రూ.2.25 కోట్లతో టీజీఎన్పీడీసీఎల్ నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఖమ్మం గ్రామీణ మండలం కామంచికల్లులో నిర్మించనున్న నూతన విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణానికి అక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి లోవోల్టేజీ సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సబ్‌స్టేషన్

వివరాలు 2లో..

# డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి... 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?

- మొదటి పేజి తరువాయి

ఈ కేసుపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన డ్రగ్స్ కేసులపై స్పందించారు.2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు.ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# 'గాల్లో' పరిగెత్తే చైనా రైలు

- మొదటి పేజి తరువాయి

ఈ పరీక్షలో టన్ను బరువున్న రైలు.. కేవలం 2 సెకన్లలోనే 0 నుంచి 700 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకుంది. 400 మీటర్ల మ్యాగ్లెవ్ ట్రాక్‌పై ఈ పరీక్ష జరిగింది. రైలు సురక్షితంగా ఆగింది. మ్యాగ్నెటిక్ లెవిటేషన్ టెక్నాలజీతో దీన్ని రూపొందించినట్లు చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ వెల్లడించింది. ఈ టెక్నాలజీలో రైలు.. సూపర్ కండక్టింగ్ మ్యాగ్నెట్ల సాయంతో పట్టాలకు కొన్ని సెంటీమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తుంది. సాధారణ రైలులా ఇది చక్రాలపై ఆధారపడి పనిచేయదు. అయస్కాంత బలాలను (ఆకర్షణ, వికర్షణ) ఉపయోగించి దూసుకెళు తుంది. ఇలా రైలు ట్రాక్‌ను తాకకుండా ఉండటం వల్ల ఘర్షణ ఉండదు. కాబట్టి అత్యంత వేగంగా ప్రయాణిస్తుంది. ఈ రైలును పరీక్షిస్తున్న దృశ్యాలను చైనా అధికారిక టెలివిజన్ 'సీసీటీవీ' ప్రసారం చేసింది. కంటికి కనిపించనంత వేగంతో ఇది దూసుకెళ్లడంతో ఫుటేజీలో దృశ్యాలు స్పష్టంగా లేవు. రైలు వెళ్లిన తర్వాత పొగ మాత్రమే కనిపించింది.

# 5 నుంచి ఆందోళన

- మొదటి పేజి తరువాయి

శపథం చేశారు. సంబంధిత శాఖ మంత్రితోగానీ, మంత్రివర్గంతోగానీ చర్చించకుండా ప్రధాని మోదీ ఎంజీ నరేగాను రద్దు చేయాలని ఏకపక్షంగా నిర్ణయించారని, ఇది కూడా మరో పెద్దనోట్ల రద్దులాంటిదేనని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థపై జరిగిన పెనుదాడిగా దీనిని అభివర్ణించారు. సమావేశానంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల నుంచి, పేదలనుంచి డబ్బు లాగేసుకొని ఆ మొత్తాన్ని అదానీకి అప్పగించడమే కొత్త చట్టం ప్రధానోద్దేశమని, అందుకే పోరాడాలని నిర్ణయించామని ప్రకటించారు.

### అధికారం, ఆర్థిక వనరులు కేంద్రం గుప్పిట్లోనే

"నరేగా పేదలకు పనిహక్కు కల్పించింది. కూలీలకు కనీస వేతనాలు లభించేవి. ఇది పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజకీయ నేతృత్వంతోపాటు, ఆర్థిక వనరులు కల్పించింది. మోదీ ఆ హక్కులను తీసేసుకున్నారు. రాష్ట్రాల నుంచి డబ్బు లాగేసుకోవడం ద్వారా సమాఖ్య వ్యవస్థపైనా దాడిచేశారు. ఇప్పుడు కేంద్రమే మొత్తం అధికారం, ఆర్థిక వనరులను గుప్పిట్లో పెట్టుకుంటోంది. ఈ కొత్త పథకం హక్కు ఆధారిత పనిని ధ్వంసంచేస్తుంది. దానివల్ల పేదలకు తీరని నష్టం జరుగుతుంది. అంతా వన్‌మ్యాన్ షో జరుగుతోంది. పేదల డబ్బులు అదానీకి అప్పగించడమే కొత్త పథకం ఉద్దేశం" అని రాహుల్ ధ్వజమెత్తారు.

### ఇప్పుడూ దిగిరాక తప్పదు

మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు, ప్రతిపక్షాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చిన కేంద్రం వాటిని ఎలా వెనక్కి తీసుకుందో ఈ కొత్త చట్టం విషయంలోనూ అలాగే చేయక తప్పదని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమకు మద్దతిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. "కొవిడ్ సమయంలో ఎంజీనరేగా లేకపోతే లక్షలమంది ప్రాణాలు కోల్పోయేవారు. హక్కు రూపంలో పేదలకు లభించినదానిని మోదీ ప్రభుత్వం లాగేసుకుంది. పేదలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కేంద్రం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. సాగు చట్టాల రద్దుకోసం రైతులు, ప్రతిపక్షాలు చేసిన పోరాటాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇప్పుడూ అదే పరిస్థితి ఎదురవుతుంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రకటించుకుంటూ పాత పథకాన్ని ఎందుకు రద్దుచేశారు? మీదగ్గర ఇంత డబ్బు ఉన్నప్పుడు, అదానీ, అంబానీలాంటి ధనవంతులు బ్యాంకులనుంచి ఎంత కావాలంటే అంత రుణాలు తీసుకొని వాటిని ముంచుతున్నప్పుడు, గ్రామీణ కూలీలకు ఇవ్వడానికి 30% నిధులు లేవా? పథకం నుంచి జాతిపిత గాంధీ పేరు తొలగించడం తీవ్ర అవమానకరం. మోదీకి గాంధీ కుటుంబం పేరేకాదు చివరకు మహాత్మాగాంధీ పేరుకూడా నచ్చడంలేదు" అని ఖర్గే విమర్శించారు. దివంగత నేతలకు సీడబ్ల్యూసీ నివాళులర్పించింది.

### హాజరైన రేవంత్, రాజనరసింహ

సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనరసింహ, ఏపీ నుంచి రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రారంభానికి ముందు ఖర్గే, సోనియా, రాహుల్‌లకు రేవంత్ నమస్కరించి కాసేపు ముచ్చటించారు. ఓవైపు సమావేశం జరుగుతుండగా.. పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు బయట నిరసనలు చేపట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవిని తమ నాయకుడికి కట్టబెట్టాలంటూ ఆ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వరన్ మద్దతుదారులు డిమాండు చేశారు.

# ఎయిమ్స్ స్థాయికి నిమ్స్

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)లో అత్యాధునిక వైద్యసేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి.. ఢిల్లీ ఎయిమ్స్ స్థాయిలో నిమ్స్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపీట వేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్‌కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్, సీఎస్ఆర్ తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో మరిన్ని పడకల ఏర్పాటుకు అదనపు భవనాలు నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఇవి పూర్తయి.. మరో రెండు వేల పడకలు సమకూరనున్నాయి. నాలుగు బ్లాకుల్లో ఒకేచోట సేవలు అందనున్నాయి. ప్రతి విభాగానికి కృత్రిమ మేధ(ఏఐ) అనుసంధానించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ల్యాబ్ టెస్టుల్లో ఏఐని వినియోగిస్తున్నారు. ఇందులో హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ, ఐఐటీలు భాగస్వాములయ్యాయి. థలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియా వంటి రక్త సంబంధిత జబ్బుల చికిత్సకు.. నిమ్స్‌ను రాష్ట్రంలోనే ఏకైక సెంటర్ ఫర్ ఎక్సలెన్స్(నోడల్ కేంద్రం)గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.

### ఇంటి నుంచే ఓపీ తీసుకునేలా..

ఓపీ ఏటా సుమారు 20% పెరుగుతుండడంతో ఆ సేవలను మెరుగుపరుస్తున్నారు. సీనియర్ సిటిజన్స్, సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. జనరల్ కౌంటర్లలో కూడా ఆరోగ్యశ్రీ రోగులకు టోకెన్లు ఇస్తున్నారు. ఓపీ యాప్ కూడా సిద్ధమవుతోంది. దీని ద్వారా ఇంటి నుంచే అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. ఓపీ కోసం ఆసుపత్రిలో 2 కియోస్క్‌లు పెట్టారు.

### కొత్తగా డీఎస్ఏ ల్యాబ్

నిమ్స్‌లో ప్రస్తుతం 34 విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తుండగా.. కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ.. అక్కడితో పోల్చితే నాలుగోవంతు తక్కువ ఫీజుకే చికిత్స చేస్తున్నారు. కొత్తగా రూ.12 కోట్లతో డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ(డీఎస్ఏ) ల్యాబ్ ఏర్పాటు చేశారు. అంతర్గత బ్లీడింగ్ నివారణ, కొన్ని రకాల క్యాన్సర్ చికిత్సలకు ఈ ల్యాబ్ అవసరం. రూ.8 కోట్లతో ఆధునిక ఎంఆర్ఐ యంత్రం కూడా అందుబాటులోకి వచ్చింది. క్యాథ్‌ల్యాబ్, డయాలసిస్, స్కిల్ ల్యాబ్, న్యూరో సర్జరీ, యూరాలజీ విభాగాల్లోనూ కొత్త పరికరాలను సమకూర్చారు. ఇలా కేవలం పరికరాల కోసమే దాదాపు రూ.80 కోట్లు వెచ్చించారు.

### పిల్లల్లో మూర్ఛ వ్యాధి నివారణకు..

కొత్తగా 18 పడకలతో ఆధునిక పీడియాట్రిక్ మూర్ఛ వ్యాధి యూనిట్, న్యూరో సర్జరీలో ఎండోస్కోపీ సర్జికల్ సిస్టమ్, రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, గ్రీన్ డయాలసిస్ యూనిట్, నెఫ్రాలజీలో డీఎస్ఏ ల్యాబ్, 20 పడకలతో కొత్త సీటీ ఐసీయూ,పెద్దల్లో వచ్చే మూమెంట్ డిజార్డర్ క్లినిక్, రక్త వ్యాధులకు ప్రత్యేకకేంద్రం, క్యాన్సర్ చికిత్స కోసం ఆధునిక హైపెక్ మిషన్, క్యాథటర్‌తో గుండె కవాటాల మార్పు చికిత్సలు అందుబాటులోకి తెచ్చారు.

### అదనపు సూపర్ స్పెషాలిటీ సేవలు

సూపర్ స్పెషాలిటీ కింద కొత్తగా పీడియాట్రిక్ కార్డియాలజీ, పీడియాట్రిక్ నెఫ్రాలజీ, పీడియాట్రిక్ రుమటాలజీ, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీషియా, హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ, ఆంకో పాథాలజీ లాంటి సేవలు లభిస్తున్నాయి. వాటికి అనుసంధానంగా ఎంసీహెచ్, డీఎం, డీఎన్‌బీ కోర్సులు ప్రవేశపెట్టనున్నారు.

### శస్త్రచికిత్సలు చేసే రోబో

### డైరెక్టర్ బీరప్ప ప్రత్యేక చొరవ

నిమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ నగరి బీరప్ప బాధ్యతలు చేపట్టిన తర్వాత సదుపాయాలపై దృష్టి సారించారు. పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి రూ.57 కోట్ల వరకు నిధులు సమీకరించి.. కొత్త పరికరాలు, మౌలిక వసతుల కోసం వెచ్చించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఓపీ కౌంటర్ల పెంపు, రూ.30 కోట్లతో రోబోటిక్ యంత్రాల వంటివి సమకూర్చారు.

### ఆ రెండు పథకాలతో..

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో గత రెండేళ్లలో నిమ్స్ ద్వారా ఎక్కువ మంది రోగులు లబ్ధి పొందారు. తద్వారా ఫీజుల రూపేణా వచ్చే ఆదాయం వృద్ధి చెందింది.

ఆరోగ్యశ్రీ ఓపీ రోగులు 29.3 శాతం, ఇన్‌పేషెంట్(ఐపీ) రోగులు 36.6 శాతం పెరిగారు. ముఖ్యంగా డే కేర్ కీమోథెరపీ తీసుకునే క్యాన్సర్ రోగులు 43.3 శాతం, డయాలసిస్ రోగులు 12.1 శాతం అదనంగా సేవలు వినియోగించుకున్నారు. ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్సలు గత రెండేళ్లలో 56 శాతం పెరిగాయి.

ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా 40 శాతం రోగులు అదనంగా లబ్ధి పొందారు. ప్రభుత్వాసుపత్రుల పరంగా.. అవయవ మార్పిడుల్లో నిమ్స్ అగ్రస్థానంలో ఉంది. ఏటా 200-250 వరకు జరిగే అవయవ మార్పిడుల్లో 90 శాతం ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ రోగులవే. ఇప్పటికే 1,100 కిడ్నీ మార్పిడి చికిత్సలతో నిమ్స్ రికార్డు సృష్టించింది. గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, గుండె కవాటాల మార్పిడి చికిత్సలు సైతం రోగులకు తక్కువ ఖర్చుతోనే చేస్తున్నారు.

## కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు.

## పాలన, సంస్కరణలపై విస్తృత చర్చలు

- మొదటి పేజి తరువాయి

ప్రధాన కార్యదర్శుల(సీఎస్) జాతీయ సదస్సు దీనికి వేదికగా మారింది. జాతీయాభివృద్ధి ప్రాథమ్యాలకి సంబంధించి కొనసాగే నిర్మాణాత్మకమైన, సుస్థిరమైన సంప్రదింపుల ప్రక్రియ కేంద్రం-రాష్ట్రాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని, ప్రస్తుత సదస్సు ఇందుకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. తొలి రోజు సదస్సు విశేషాలను ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. పాలన, సంస్కరణలు తదితర అంశాలపై లోతైన చర్చలు జరిగినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శులు పి.కె.మిశ్ర, శక్తికాంత దాస్, కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి టి.వి.సోమనాథన్, నీతి ఆయోగ్ సభ్యులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు (సీఎస్) పాల్గొన్నారు. సదస్సు షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం...ఆరు ప్రత్యేక సెషన్లు జరగనున్నాయి. పూర్వ ప్రాథమిక విద్య, నైపుణ్యాలు, ఉన్నత విద్య, క్రీడలు, విద్యేతర కార్యక్రమాలు, పాలనా వ్యవహారాల్లో సాంకేతికత, మార్కెట్ల అనుసంధానత, ఆత్మనిర్భర్ భారత్ తదితరాలపై ప్రత్యేక దృష్టిని సారించనున్నారు. సీఎస్‌ల జాతీయ సదస్సును గత నాలుగేళ్లుగా ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నారు.

## 'పుష్ప 2' తొక్కిసలాట కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు

- మొదటి పేజి తరువాయి

గతేడాది డిసెంబర్ 3న 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా ఈ తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రదర్శన చూడటానికి వెళ్లిన రేవతి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసుకు సంబంధించి గతంలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ప్రమాదం జరిగి ఏడాది కావొస్తున్నా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా మెరుగుపడలేదు. అతను ఇప్పటికీ నడవలేని, మాట్లాడలేని స్థితిలోనే ఉన్నాడని తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీతేజ్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గతంలో అల్లు అర్జున్, అల్లు అరవింద్ రూ. 75 లక్షలు అందించారు. అల్లు అర్జున్, అల్లు అరవింద్... బాధితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు వారి బ్యాంకు ఖాతాలో రూ. 2 కోట్లు డిపాజిట్ చేసినట్లు నిర్మాత దిల్ రాజు తెలిపారు.

## ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

మంజూరు చేయించామన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. వ్యవసాయం కోసం రూ.12,500 కోట్లతో 29 లక్షల పంపుసెట్లను రైతులకు అందించామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.8,600 కోట్లు చెల్లించామన్నారు. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని గత ప్రభుత్వం మాటతప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఇన్ని పథకాలు అమలు చేస్తున్నందునే సర్పంచి ఎన్నికల్లో 65-70 శాతం కాంగ్రెస్ మద్దతుదారుల్ని ప్రజలు గెలిపించారన్నారు.

అన్ని హామీలు నెరవేరుస్తాం: మంత్రి పొంగులేటిరాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపో యినా, ఎన్ని ఇబ్బందులొచ్చినా అన్ని హామీలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా భావిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు.ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరకర పదాలు దొర్లాయి.. మర్యాదగా వ్యవహరిస్తా

- మొదటి పేజి తరువాయి

ఇక ముందు మర్యాదగా వ్యవహరిస్తానన్నారు. ఈ నెల 22న జరిగిన దండోరా సినిమా ప్రమోషన్‌లో శివాజీ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా నోటీసులు జారీ చేసింది. శనివారమిక్కడ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆధ్వర్యంలోని కమిషన్ ముందు హాజరై శివాజీ వివరణ ఇచ్చారు. 'దాదాపు రెండు గంటలు జరిగిన విచారణలో శివాజీ తన తప్పును అంగీకరించారు. మహిళలపై దాడులకు దుస్తులే కారణమైతే చిన్నారులు, వృద్ధులపై దాడులకు కారణమేమిటని ఛైర్‌పర్సన్ ప్రశ్నించారు. సినీ పరిశ్రమలో ఎంతో మంది మహిళలు వేధింపులకు గురవుతున్నప్పుడు కాస్టింగ్‌కౌచ్‌పై స్పందించాల్సిన బాధ్యత లేదా అని అడిగారు. ఆయన సమాధానమివ్వలేకపోయారు. ఇకపై తప్పుడు వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు" అంటూ మహిళా కమిషన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. విచారణ అనంతరం నటుడు శివాజీ మీడియాతో మాట్లాడుతూ "నాతో కెరీర్ మొదలుపెట్టినవారే, నాతో ఉంటూనే వ్యతిరేక కుట్రలు చేస్తున్నారు. నేను సినిమా కాకపోతే వ్యవసాయం చేసుకొని బతుకుతా. ఆత్మాభిమానమే ముఖ్యం. మంచి మాటలు చెప్పడం మానుకోవాలని అర్థమైంది" అని అన్నారు.

## నాట్లల నివారణ కోసం జీవాలకు టీకాలు వేయించాలి, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల, స్వామి



**డిసెంబర్ 27 (సీ కే న్యూస్) చేగుంట / చేగుంట** :పశువులను జీవాలను రోగాలనుండి కాపాడటానికి టీకాలు వేయించుకోవాలని ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, అన్నారు దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో పశువులకు నటల నివారణ చర్యల కోసం టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పశువు డాక్టర్ పరిశరములు, ఓ ఎస్ శిల్ప, మాజీ సర్పంచ్ శివకుమార్ దుర్గని, మధుసూదన్, నల్ల ఆంజనేయులు, మద్దెల మల్లేష్ సటా లింగం రమేష్ నల్ల మల్లేష్ నల్ల నర్సింలు బొర్రా కృష్ణ రైతులు గొల్ల శ్రీను నర్సింలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

## కాజిపేట్ వెంకటాద్రి నగర్ లో ఫినిక్స్ సొసైటీ స్ప్రెడర్ లవ్ 2025 విజయవంతం



**సి కె న్యూస్ డిసెంబర్ 27** శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ హాని మేడమ్ ఫెనిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజంలోని పేద , వెనుకబడిన వర్గాలకు ప్రేమ, ఆదరణ, సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో వార్షిక సేవా కార్యక్రమమైన స్ప్రెడ్ లవ్ 2025ను, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వెనుకబడిన పిల్లలు, వారి సంరక్షకులు పాల్గొని పాల్గొనినారు

ఈ కార్యక్రమానికి ఫెనిక్స్ సొసైటీ అధ్యక్షులు శ్రీ జీతూ జాన్తో పాటు రేమ్యా జీతూ, అన్నమ్మ జాన్, శ్రీ పవన్ కుమార్, శ్రీ ఆశిష్ పిల్లై, మేరీ కుట్టి , శ్రీ దీపక్ హాజరై పిల్లలు కుటుంబ సభ్యులతో మమేకమయ్యారు.

ప్రేమ, గౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం ఫెనిక్స్ సొసైటీ సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఈ కార్యక్రమం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి దోహదపడేలా నిర్వహించబడింది.

కార్యక్రమం సజావుగా సాగేందుకు ఫెనిక్స్ సొసైటీ సభ్యులు , స్వచ్ఛంద సేవకులు విశేషంగా కృషి చేశారు.

స్ప్రెడ్ లవ్ 2025కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలు, స్వచ్ఛంద సేవకులు శ్రేయోభిలాషులందరికీ ఫెనిక్స్ సొసైటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అల్పాహార బిక్ష ఏర్పాటు చేసిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ మొహీద్ పటేల్.



**డిసెంబర్ (27) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి** నారాయణఖేడ్ పట్టణంలోని రామ మందిరంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు అల్పాహార బిక్షను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వాములతో కలిసి అన్నప్రసాదం (బిక్ష)ను స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వాములకు అల్పాహార బిక్ష ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. భారతదేశం అనేది విభిన్న మతాలు, సంస్కృతులు కలిసిన దేశమని, అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో, సంప్రదాయబద్ధంగా కలిసి జరుపుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు న్యాయవాది మొహీద్ పటేల్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా హృదయ విజేత నూకల..





- సంస్కరణల అద్దం రామచంద్రారెడ్డి
- ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా గౌరవించుకుంటాం
- నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి,మహబూబాబాద్:** రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంగా, నిరుపేదల ఆశాజ్యోతిగా వెలిగిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పేదల పక్షపాతి నూకల వారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, తన జీవితాంతం సామాన్యుల కోసమే తపించారని పొంగులేటి కొనియాడారు. ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగా ఆయన చేసిన భూ సంస్కరణలు విప్లవాత్మకమైనవని, నేటి తరానికి ఆయనొక దిక్సూచి అని అన్నారు. గిరిజన, లంబాడీ సోదరులను ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చిరస్థాయిగా ఆయన జ్ఞాపకాలు గత పాలకులు రామచంద్రారెడ్డి గారి విగ్రహ పనులను అసంపూర్తిగా వదిలేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధ్యతగా పూర్తి చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఒక ప్రధాన నీటి కాల్వకు లేదా మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బలరామ్ నాయక్, రఘురామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పలువురు ఎమ్మెల్యేలు, నూకల కుటుంబ సభ్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రూ. 45 కోట్లతో సమీకృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం:** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ్ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇల్లు నిర్మించుకునే వారు పునాది దశ నుంచి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అంచెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడక్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమారు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కేవలం 8 నుండి 9 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడారు: మంత్రి పొంగులేటి

- కాంగ్రెస్ కార్యకర్తల కష్టార్జితమే ఈ విజయం
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం

**సికె న్యూస్ ప్రతినిధి,మహబూబాబాద్ పట్టణం:** గత పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనకు స్వస్తి పలికి, ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

– కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ విజయం కార్యకర్తల కష్టార్జితమని కొనియాడారు. "పదేళ్ల కాలంలో నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

– అవినీతి రహిత పాలనే లక్ష్యం

ధనిక రాష్ట్రాన్ని దివాలా తీయించి, రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని బీఆర్ఎస్ నాయకత్వంపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల పేరుతో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టానికి దొరకాల్సిందేనని హెచ్చరించారు. సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేలా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'భూ భారతి' వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు.

– అభివృద్ధిలో దూసుకుపోతాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి ఘన సన్మానం





**సికె న్యూస్ ప్రతినిధి:**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్లకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయ క్, ఎమ్మెల్యే మురళి నాయకులతో కలిసి ఆర్తి ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో భాగంగా తొర్రూరు మండము చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మాపు మహేందర్, ఉప సర్పంచ్ జినుగు రవీందర్ రెడ్డి ,మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం,ఉప సర్పంచ్ కొండం మధుషఉపేందర్ రెడ్డి,సోమవారం గ్రామ సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి, ఉప సర్పంచ్ గాంధారి రామ చందర్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి,మాజీమండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేరుగు మల్లేశం గౌడ్, మండల నాయకులు అనుమాన్ల నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## తెలుగు సినీమా అధ్యక్షుడు రేసులో గద్దల రమేష్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,**తెలుగు సినీ%ఉ%టీ.వీ. అవుట్ డోర్ యూనిట్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులు ఎన్నికలు 04 జనవరి 2026ఆదివారం జరగబోయే ఎన్నికల్లో తెలుగు ఫిలిం టెక్నీషియన్ యూనియన్ మెంబర్ గద్దల రమేష్ శనివారం నామినేషన్ హైదరాబాదు లోని ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫీసులో నామినేషన్ వేసినారు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి
- రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ఏదులాపురం, డిసెంబర్- 28:** ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు.

ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు.

ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 5.3 కేజీల ఎండు గంజాయి పట్టివేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** భద్రాచలం ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద కార్ లో తరలిస్తున్న 5.3 కేజీల ఎండు గంజాయి పట్టివేత. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఏఈఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీహెచ్. శ్రీనివాస్ మరియు సిబ్బంది కలిసి ఆర్టిఏ చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక కార్ టిఎస్05 యూఏ 8153 ను ఆపి తనిఖీ చేయగా దానిలో 5.3 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది.

ఇట్టి గంజాయి ని ఏ 1) శిబ్ శంకర్ సర్దార్ నివాసం గిరికాన్ పల్లి (మల్కాన్ గిరి జిల్లా) ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినాడు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయి ,1 కార్ ,1 సెల్ ఫోన్ మరియు ముద్దాయిను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ బాలు కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు, ఉపేందర్ పాల్గొన్నారు. ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని సీఐ తెలియజేశారు.

## ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

- రెండు కార్డుల విధానం దేనికి
- జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు అవసరమా
- జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా
- మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని
- పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా
- 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి
- ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 27,** జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష.ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరి కీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే-టీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయుల ను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించే వరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం..గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, , టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ రిషి యోహాన్ కృష్ణారావు జిల్లా కమిటీ కార్యవర్గసభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఈ సి సి ఈ డే డిఅంగన్వాడి లెర్నింగ్ మేళాలో పాల్గొన్న సర్పంచ్ పర్చ రామచంద్రరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అంగన్వాడి కేంద్రం -2 ప్రతినెల అంగన్వాడి లెర్నింగ్ మేళం నిర్వహించడం జరుగుతుంది... అలాగే ఈనెల ముఖ్యఅతిథిగా చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి లెర్నింగ్ మేళ పిల్లలకు ప్రతినెల ఇలా నిర్వహించడం వలన్నపకశక్తి పెరుగుతుందని అన్నారు.. చిన్న వయసులోనే ప్రవేట్ పాఠశాలకు విద్యార్థులను పంపిస్తున్నారని, అలా కాకుండా అంగన్వాడి మొదలుకొని పాఠశాల స్థాయి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొనిలా చూడాలని అంగన్వాడీ టీచర్స్ ను కోరారు.. పిల్లలకు పౌష్టికాహారం మంచిగా అందించాలని అన్నారు... నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ రామక్రిష్ణ, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్స్ గుండ్ల భద్రమ్మ, గుండ్ల అనిల్ కుమార్, సోంపోగు రమణమ్మ, కాశీమాల సరిత అంగన్వాడి టీచర్స్ నిర్మల, జ్యోతి పాల్గొన్నారు...

# సింగరేణి భవన్ లో డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు.

- నవంబర్ 24, 25న జరిగిన మెడికల్ బోర్డుని మరో సారి నిర్వహించి అందరిని అన్ఫిట్ చేయాలి..
- మాజీ మంత్రి హరీష్ రావు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ పని కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు ఫా తో మాట్లాడుతూ సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని, మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికీ న్యాయం చేయాలని సింగరేణి డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు ని కోరడం జరిగింది. హరీష్ రావు మాట్లాడుతూ ఎప్పుడో 1998లో బందు పెట్టేన తండ్రి కొడుకులు ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డు లు నిర్వహిస్తామని 250 గజాల స్థలం ఇప్పిస్తామని, 30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటియుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటు వంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

## బిజెపి తరపున గెలిచిన వార్డు నెంబర్లకు ఘనంగా సన్మానం.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా గోపి గారి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో చింతకాని మండలంలో వార్డు నెంబర్లు గా గెలిచినటువంటి కోమట్ల గూడెం 9వ వార్డు పల్లపు పెద్దిరాజు కి మరియు లచ్చగూడెం గ్రామంలో 7వ వార్డుగా గెలిచిన చింతాల కృష్ణ కి మండల బిజెపి పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఏలూరి నాగేశ్వరరావు గారికి కూడా మల్లారం గ్రామం ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా చింతకాని బిజెపి మండల పార్టీ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆవులూరి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, సీనియర్ నాయకులు కొరిపెల్లి శ్రీను, చెన్నూరి నాగాచారి,బూత్ అధ్యక్షులు ముత్త అంజన సిద్ధార్థ,వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, దొడ్డ రామకృష్ణ, దొడ్డ శ్రీనివాస్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలు సహకరించాలి, సర్పంచ్, మహేశ్వరీ సాయిబాబా

**డిసెంబర్ 27 ( సి కే న్యూస్) చేగుంట :** చేగుంట / గ్రామంలో పారిశుద్ధ్య మెరుగు కోసం, గ్రామ స్వచ్ఛత కొరకు ప్రజలు సహకరించాలని చందాయి పెట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా అన్నారు. శనివారం గ్రామ ఉప సర్పంచ్ నగేష్ గుప్తా, గ్రామ వార్డు మెంబెర్స్ ఆధ్వర్యంలో గ్రామములోని వీధులను పర్యవేక్షించి, గ్రామం లో ఉన్న నీటి సమస్య ను,మురికి కాలువలను, పరిశీలించారు,.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేపడుతానన్నారు. ఇందుకుగాను ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, తోటగోళ్ళ మధు, బిట్ల మహేష్,బుడ్డ మహేష్, రామగౌడ్, అచంపేట్ యాదగిరి, గొండస్వామి, సత్యయ,జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి మా లక్ష్యం. సర్పంచ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** జగన్నాథపురం గ్రామంలో 6 వ వార్డు పరిధిలో వాటర్ పైపు లైన్ వేప చెట్టు వేరు ఒత్తిడి వల్ల పైపు పగిలింది. పంచాయతీ సిబ్బంది వెంటనే గమనించి గ్రామ సర్పంచ్ కి చెప్పిన వెంటనే సకాలంలో స్పందించి చెట్టు వీరుని తొలగించి పైప్ లైన్ మరమ్మత్తులు చేయించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్. తాళ్లూరి స్వప్న రమేష్. 6 వా వార్డు నెంబర్ తన్నీరు రమాదేవి. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ. పొదిల నాగేశ్వరరావు. గ్రామపంచాయతీ సిబ్బంది . మంచినీళ్లు ప్రసాద్. అలవాల బోడయ్య. పాల్గొన్నారు.

## ఈసీసీఈ డే నిర్వహించిన అంగన్వాడీలు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** చింతకాని మండల కేంద్రాల్లోని ప్రతినెల నాలుగవ శనివారం ఈసీసీఈ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలు చేసిన యాక్టివిటీస్ తల్లిదండ్రులకు చేసి చూపించడం. టీచర్ స్వయంగా తయారుచేసిన టిఎల్ఎం మెటీరియల్ డిస్ప్లే చేయడం పిల్లల అభివృద్ధిల గురించి తల్లిదండ్రులతో చర్చించడం పిల్లల
తల్లిదండ్రులకి కూడా ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో ఇన్వాల్వ్ చేసి ఆటలు ఆడించడం. అలాగే గ్రామంలో పనిచేసే చేతివృత్తుల వాళ్లను కమ్మరి కుమ్మరి జానపద టైలరింగ్ వాళ్లను పిల్లలకు వాళ్లు చేసే పని గురించి అవగాహన కల్పించడం జరిగింది వాళ్లు స్వయంగా తయారు చేసిన మెటీరియల్ పిల్లలకు అందించడం ఇలా పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో... ప్రైమరీ హెడ్మాస్టర్ సీత,అంగన్వాడీ టీచర్స్ వడ్రానపు బేబీ, చిత్తలూరి భద్ర, అనూష, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ యరమల రామకృష్ణ,ఆయా లు, పిల్లలు తదితరులు పాలుగోన్నారు.

## తెలంగాణ రాష్ట్రం+ఔదీ ఛైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ గారిని కలిసిన నారాయణఖేడ్ మైనారిటీ నాయకులు




**డిసెంబర్ (27) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
**నారాయణఖేడ్ నియోజకవర్గం** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వక్ఫ్ బోర్డు భూమి మరియు పలు సమస్యల పై లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , మరియు ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ సహకారంతో ఈరోజు మున్సిపల్ పట్టణ మైనారిటీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ం+ఔదీ ఛైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ గారిని కలిసి పట్టణం లోని వక్ఫ్ భూమి లో గల షాదిఖానా కొరకు 50 లక్షలు, మరియు షాదిఖానా చుట్టూ కాంపౌండ్ వాల్ కొరకు 50 లక్షలు మరియు ఈద్గా కొరకు 5 ఎకరాలు మరియు కబ్రస్తాన్ కొరకు 5 ఎకరాల భూమిని మంజూరు చేయాలని అలాగే ముస్లింల యొక్క పలు సమస్యల పై లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లిమరియు ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ పట్టణ మైనారిటీ నాయకులను హైద్రాబాద్ లోని ం+ఔదీ చైర్మన్ కార్యాలయం లో వారిని కలిసి ఇట్టి సమస్యల పట్ల వివరించి దానికి చైర్మన్ గారు కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇట్టి సమస్యలను పరిష్కారించడమే కాకుండా త్వరలోనే ఇట్టి కార్యక్రమలను ప్రారంభిద్దాం అని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో వారితోపాటు తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎం, ఏ,సీ,మొయినొద్దిన్,ఝ మజీద్ మాజీ కౌన్సిలర్,సుబుర్, హాబిబ్ అబ్దుల్లా,హైదర్ నవాబ్, గౌస్ చిస్థి,ముకిత్,శాదుల్లా చిస్తి, హఫీజ్ మదీనా,షఫీ ఖురేషి, మెయిన్ ఖురేషి,శకిబ్,అజీమ్, సల్మాన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న, మీడియా మిత్రులు

**డిసెంబర్ 27 (సి కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామానికి చెందిన, సీయోను ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, పాస్టర్ రాజశేఖర్ కూతురు అద్వితీయ పుట్టినరోజు వేడుకలు స్థానిక చర్చిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమనికి చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై అద్వితీయను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, అద్వితీయ నిండు నూరేళ్లు,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని వారు అన్నారు,ఈ కార్యక్రమానికి చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ ,చేగుంట పట్టణ సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, దొంతి రెడ్డి బల్ రెడ్డి, జాను, ఎం శ్రీనివాస్, మీడియా మిత్రులు ప్రకాష్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, నాగార్జున, పొలంపల్లి సీయోను సంఘ సభ్యులు పీటర్,లాజర్,ఇసాక్,ఆకుల,నరేష్,వి పీటర్,అజయ్, గోపి,అఖిల్, అభి,తేజ,విష్ణు,బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లను ప్రభుత్వం గుర్తించాలి,

● జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం




**డిసెంబర్ 27 (సీ కే న్యూస్) చేగుంట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో మహా జాతర నిర్వహించాలని, ఆ కార్యక్రమానికిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ గత పాతికేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్ధాంతాలకు వెంటనే ఆపు చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏం చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె.కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్.వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్. ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి.హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం, డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, వి.నరేష్, పి.అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి.ఎన్.చారి, రాజు, రియాజ్, ఎం.డి.కరీం,సవల్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె.బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్ముద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, నంబి పర్వతాలు, సి.హెచ్.శ్రీనివాస్, రవికాంతి శ్రీనివాస్, కె.బాబురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

జేఏసీ కమిటీ సభ్యులు కన్వీనర్లుగా కే.కోటేశ్వర్ రావు, మామిడి సోమయ్య, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత.

కో-కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం , చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి.ఎల.ప్రసాద్ లతో పాటు పలువురు కో- ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా ఏర్పడింది.

జేఏసీ కమిటీలో టిజేఎస్ఎస్
జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) నుంచి అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, మహిళల విభాగంలో మమత రెడ్డి, భైసా సంగీత, సోషల్ మీడియా ఇంఛార్జి బాపట్ల కృష్ణ మోహన్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ హర్షం వ్యక్తంచేశారు.

## విద్యా బోధన వ్యాపారంగా మారకూడదు





:తల్లాడ సర్పంచ్ చిన్నబ్బాయి

**తల్లాడ డిసెంబర్ 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
విద్యను వ్యాపారం గా మార్చకుండా నేటి బాలుర్ రేపటి భారత పౌరలు అనే ఆశయంతో విద్యాభోధన్ నిర్వహిచాల్సిన అవసరం ఎంతో ఉందని తల్లాడ మజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు (చిన్నబ్బాయి) అన్నారు. శనివారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో అత్యధిక మార్కులు సాధిచిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అధితి గా పాల్గొని ఆయను మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 50% ఫీ తిరిగి ఇవ్వటం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వమే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ ఇవ్వ లేకపోతున్న ఈ తరుణంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీ రియంబర్స్మెంట్ ఇవ్వటం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ కె జి నుండి 10వ తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి, తల్లాడ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు జివిఆర్ పాఠశాల కరస్పాండెంట్ డీకే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,ఉపాధ్యాయులు మోహన్,యాకూబ్,మనిషా, అరుణ,రోహిణి,కృష్ణవేణి,సిరి, సమత, రాము, రవి, రమేష్ తదితరులు ఉన్నారు

సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ లక్ష్మ రెడ్డి లను స్థానిక యూనివర్సల్ విద్యాలయం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శనివారం శాలువులతో ఘనంగా సన్మానించారు. యూనివర్సల్ విద్యాలయంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించేందుకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని రాజకీయాలకి అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అందరితో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి కే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,రెడ్డీం వీర మోహన్ రెడ్డి,జివిఆర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

## డ్రైనేజీ కాలవలు & భూమి పూజ చేసిన సర్పంచ్ వీరబాబు & ఉప సర్పంచ్ నాగమణి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**
తిరుమలాపురం గ్రామంలోని డ్రైనేజ్ కాలువ పనులు నిమిత్తం భూమి పూజ చేసి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఉప సర్పంచ్ గోగుల నాగమణి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోతే నీరు నిలిచిపోయాయి అపరిశుభ్రత, వ్యాధులు వస్తాయి డ్రైనేజీ నీరు కలుషితమై బోరులోకి వెళ్లి వాటర్ ప్రభావం మన ఆరోగ్యానికి ఎంతోప్రమాదకరం. మురికి నీరు వల్ల దోమలు వంటి పెరగకుండా జాగ్రత్తలు తీసుకొని ఇక్కడ స్థానికంగా బోరు నీరు మరియు వర్షము నీరు అధికంగా నిలవ్వా ఉండటం వలన భూమినేల గుంతలుగా ఏర్పడి కాలినడకన వెళ్లేవారు,ట్రాక్టర్, ఆటో, మోటార్ బైకులు వాహనాలు వంటివి అవస్థలు పడుతున్నారు దీనికి డ్రైనేజీ కాలవలోకి రెండు సిమెంట్ బుర్రలు తీసుకువచ్చి డ్రైనేజ్ కాలువలో పోయే విధంగా ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం శ్రీకారం చుట్టినారు ఈ కార్యక్రమానికి గోగులకుమారి, సంతోషి, ప్రభాకర్, చాపలమడుగు వెంకటేశ్వర్లు, జోగయ్య, ఉదయ్, మరీదు రామ్ లక్ష్మణ్, చింతలరామకృష్ణ, లక్ష్మీనారాయణ, పెద్ద పకీరయ్య, నవీన్,గోగుల ప్రసాదు మడిపల్లి సైదులు బండి సైదులు మరీదు శ్రీను గోదా ప్రసాదరావు బిఆర్ఎస్ అధ్యక్షుడు గోగుల నరసింహారావు గ్రామపంచాయతీ వర్కర్స్ సైదులు, సీత రాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కు ప్రత్యేక చాంబర్






**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),డిసెంబర్ 27,** ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ కు ఇల్లందు ఏడీఏ కార్యాలయంలో నూతన చాంబర్ ను కేటాయించారు. ఈ సందర్భంగా ఏడీఏ లాలచంద్, వ్యవసాయ అధికారి సతీష్, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ.. కార్యాలయంలో ప్రత్యేక చాంబర్ ఏర్పాటుతో రైతులకు మరింత చేరువయ్యే అవకాశం కలిగిందని, అన్నదాతల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కుమార్, శేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


## క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ విందు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో శనివారం నాడు కిలారు జగన్మోహనరావు మామిడి తోటలో ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు ప్రభు విందు భోజనాల కార్యక్రమం చింతకాని మండల తాసిల్దార్ బాబ్జీ ప్రసాద్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు హాజరై ఏసు ప్రభువు గురించి ఆయన నడిచిన శాంతి మార్గం గురించి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేసిన 8 ట్రాక్టర్ ఇసుకను బహిరంగ వేలం పాట

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తూ చింతకాని పోలీస్ వారు సీజ్ చేసిన 8 ట్రాక్టర్ల (24) క్యూబిక్ మీటర్ల ఇసుకకు కోర్టు ఆదేశాలనుసారం గా నిబంధనలు అనుసరించి తేది 30.12.25 మంగళవారం ఉదయం 11 గం కు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు ఇట్టి ఇసుక వేలం నందు పాల్గొని నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి ఇసుక ను పొందగలరు అని తెలియజేయనైనది.
మీడియా మిత్రులకు సమాచారం నిమ్మితం
తెలియజేయనైనది.తహసీల్దార్, చింతకాని


తెలంగాణ ప్రభుత్వం,
రెవిన్యూ డిపార్ట్మెంట్,
తహసీల్దార్ వారి కార్యాలయం, చింతకాని

తేది:24.12.2025

బహిరంగ ఇసుక వేలం ప్రకటన

[illegible]

TAHSILDAR
Chintakani (Mdl)

## షిరిడీ పాదయాత్ర భక్తులను కలిసిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు




**తల్లాడ/డిసెంబర్27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** శివాజీ శిరిడి సాయిబాబా సేవా శ్రమము సాయి వరలక్ష్మి వంద అడుగుల ఎత్తుగల సాయి కోటి మహాస్థూపము లక్ష్మీపురం గార్డెన్స్ ,పేద వేగి మండలం ఏలూరు జిల్లా నుంచి షిరిడి వరకు 45 రోజులు 1050 కిలోమీటర్ల షిరిడి సాయి పాదయాత్ర ప్రయాణం తల్లాడ కి చేరింది.ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు మాట్లాడుతూ సాయి భక్తులతో బయలు దేరిన వివరాలు, అడిగి తెలుసుకొని కాలినడకన షిరిడి వెళ్తూ పాదయాత్ర చేస్తున్న సాయి భక్తులకు జాగ్రత్తగా వెళ్లి సాయిబాబా ను దర్శించుకుని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ప్రయాణం పట్ల పలు సూచనలు చేశారు. వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.సాయి భక్తులు మాట్లాడుతూ ఈరోజు నైట్ వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ లో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాదయాత్ర సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## గోగుల కృష్ణయ్య కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**తల్లాడ డిసెంబర్ 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గోగుల రాఘవ తండ్రి గోగుల కృష్ణయ్య దశదిన కర్మ అన్నారుగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై గోగుల కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, తూము వీరభద్రరావు,సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీనువాసరావు, మారేళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, భూక్యా అంజయ్య, భూషణం, శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా భక్తులకు అన్నదానం చేసిన...

- మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి బ్రహ్మరెడ్డి
- భక్తులకు అన్నదానం వడ్డిస్తున్న..
- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టేటి జనార్ధన్ రెడ్డి దంపతులు



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 27 తల్లాడ (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)** తల్లాడ గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొట్టేటి జనార్దన్ రెడ్డి దంపతులు వారు
షిరిడి సాయిబాబా భక్తులకు శనివారం అన్నదానం చేశారు, శివాజీ షిరిడి సాయిబాబా సేవాశ్రమము సాయి వరలక్ష్మి 100 అడుగుల ఎత్తుగల సాయి కోటి మహోత్సవము లక్ష్మీపురం గార్డెన్స్ పెదవేగి మండలం ఏలూరు జిల్లా నుంచి షిరిడి వరకు 45 రోజులు ఒక వెయ్యి 50 కిలోమీటర్ల షిరిడి సాయి పాదయాత్ర శనివారం
తల్లాడ చేరింది పొట్టేటి జనార్దన్ రెడ్డి కుటుంబం
వారికి స్వాగతం పలికారు, నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులు వారికి అన్నదానం చేశారు, సాయి భక్తులు మాట్లాడుతూ శనివారం రాత్రి అయ్యప్ప స్వామి వైరా టెంపుల్ లో బస చేస్తామన్నారు.

## ఐలు తరఫున పోటీ చేస్తున్న “మందడపు“:



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తరఫున తెలంగాణ బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న మందడపు శ్రీనివాస రావు శనివారం హైకోర్టు ప్రాంగణం లోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్ డాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్ధసారధి ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్లు జలసూత్రం శివరామ్ ప్రసాద్, ఏడునూతల శ్రీనివాసరావు, ఐలు మహిళా వింగ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐలు నాయకులు కటికం పుల్లయ్య, రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు, పోశం భాస్కర రావు, వుడతనేని శ్రీనివాస రావు, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, దేశబోయిన రాజేందర్, దూదిపాల రవి కుమార్ పాల్గొన్నారు.

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు : మంత్రి పొంగులేటి



- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.... మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

**సికె న్యూస్ ప్రతినిధి** నేలకొండపల్లి : “గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది“ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు
కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.ఏప్రిల్ లో రెండో విడత
సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. “వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు“ అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.
నిరంతరాయంగా సంక్షేమ పథకాలు
మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం...



- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- 12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- 8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- నేలకొండపల్లి మండలం అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి, డిసెంబర్ 28:** ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.
గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు.
13 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు.
గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.
రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరఫున ఆర్టీసీ సంస్థకు 8 వేల 600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు.
ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.
గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలని లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.
పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి మౌళిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.
ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి కోసం విద్యుత్ శాఖ తరఫున చాలా వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు.
పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు.
విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని, వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా
పున:రుద్ధరిస్తున్నట్లు తెలిపారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు.
2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.
నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సుపరిపాలన అందించే దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.
అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాధ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలన కేంద్ర బిందువుగా పంచాయతీ కార్యాలయం
- నేలకొండపల్లి మండలం అజయ్ తండాలో నిర్మించిన జి.పి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి, డిసెంబర్ -28:**
అభివృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం నేలకొండపల్లి మండలం అజయ్ తండాలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అజయ్ తండా గ్రామం అభివృద్ధిలో మరో కీలక అడుగు పడిందని, 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించుకున్న గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. నూతనంగా ఎంపికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకమైన పాలన అందించాలని మంత్రి సూచించారు.
కొత్త భవనం వచ్చింది, ఇకనుండి గ్రామ పాలన కూడా ప్రజలకు చేరువగా ఉండాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలోనే మేటిగా తీర్చిదిద్దాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు.
ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.
రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తుందని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.
పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ మహేష్ బాబు, అజయ్ తాండ సర్పంచ్ తేజావత్ శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# వేదమంత్రాలు, శంఖనాదం మధ్య గోదావరి నదికి ఘనంగా హారతి..





● రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై" నినాదాలతో మారుమోగిన పరివాహక ప్రాంతం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,

.శ్రీరామచంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయని అర్చకులు తెలిపారు. వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని వారు తెలిపారు. 'సూక్తి' అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీయకుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని వివరించారు.

రామాయణ కాలంలో అరణ్యవాసానికి వచ్చిన సందర్భంలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని పేర్కొన్న సందర్భాలు ఉన్నాయని అర్చకులు గుర్తు చేశారు. మన జీవనానికి తోడ్పడే ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతగా వారు వివరించారు.

ఈ పరంపరలో భాగంగా వేదమంత్రాల ఉచ్చారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భంగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.

ఈ సందర్భంగా " రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై" అనే జయజయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి తల్లికి భక్తిశ్రద్ధలతో హారతి సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , దేవస్థానం ఈఓ దామోదర్ రావు, అధికారులు, భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి కార్పొరేట్ హంగులు అయ్యన





● రూ. 2.10 కోట్లతో ప్రసూతి నిరీక్షణ కేంద్రానికి శంకుస్థాపన.

● గర్భిణీలకు అండగా నిలిచేందుకే బర్త్ వెయిటింగ్ హాల్, టిఫా స్కానింగ్ మిషన్ ప్రారంభం.

నర్సీపట్నం, సీ కే న్యూస్ నర్సీపట్నం నియోజకవర్గాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. శనివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ. 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రసూతి నిరీక్షణ కేంద్రం (బర్త్ వెయిటింగ్ హాల్) నిర్మాణానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఈడీ కె.వి.ఎల్.పి రాజు తో కలిసి స్పీకర్ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 35 లక్షల విలువైన అత్యాధునిక 'టిఫా స్కానింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ 1985 లో ఎన్టీఆర్ హయాంలో ప్రారంభ మైన ఈ ఆసుపత్రి నేడు వందలాది మందికి సేవలందిస్తోందని గుర్తు చేశారు. నర్సీపట్నం ఆసుపత్రి పై నమ్మకంతో తుని, పాడేరు వంటి సుదూర ప్రాంతాల నుండి కూడా గర్భిణీలు ప్రసవాల కోసం ఇక్కడికే వస్తున్నారని తెలిపారు. అయితే, చివరి నిమిషంలో ఆసుపత్రికి రావడం వల్ల తలెత్తుతున్న అనర్థాలను నివారించేందుకు ఈ ప్రసూతి నిరీక్షణ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గర్భిణీలు డెలివరీ డేట్‌కు రెండు రోజుల ముందే ఆసుపత్రికి వచ్చి, వైద్యుల పర్యవేక్షణలో ఉండేలా ఈ భవనాన్ని డిజైన్ చేశాం. గర్భిణీతో పాటు ఒక సహాయకురాలికి కూడా ఇక్కడే ఉచిత భోజన వసతి, పడక సదుపాయం కల్పిస్తాం. జిల్లా కలెక్టర్ చొరవతో, డెక్కన్ ఫైన్ కెమికల్స్ సంస్థ వారు సీఎస్ఆర్ (సీఎస్సార్) నిధుల కింద రూ. 2.10 కోట్లు మంజూరు చేయడం అభినందనీయం అని తెలిపారు.

ఎన్టీపీసీ సహకారంతో పి.హెచ్.సిల అభివృద్ధి: నర్సీపట్నం లోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్సి, యుపిహెచ్సి) అభివృద్ధికి ఎన్టీపీసీ (ఎన్టీపీసీ) సంస్థ రూ. 72.5 లక్షలు మంజూరు చేసిందని, తద్వారా ఆయా ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని స్పీకర్ పేర్కొన్నారు. ?అరుదైన టిఫా స్కానింగ్ సౌకర్యం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కేవలం 7 టిఫా స్కానింగ్ మిషన్లను మంజూరు చేయగా, అందులో ఒకటి నర్సీపట్నం ఆసుపత్రికి రావడం గర్వకారణమని అయ్యన్న పాత్రుడు అన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని, లోపాలను ముందుగానే గుర్తించడానికి ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్ కి, దాతలైన డెక్కన్ కెమికల్స్ రాజు కి, ఎన్టీపీసీ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె వి ఎల్ పి రాజు, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, జడ్పిటిసి రమణమ్మ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్య చంద్ర, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ కృష్ణారావు (ఇంచార్జ్ డిసిహెచ్ఓ), ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధా, ఆసుపత్రి సిబ్బంది, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో కొణతాల



అనకాపల్లి, సీ కే న్యూస్ అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి స్థానిక అనకాపల్లి కొణతాల రామకృష్ణ తెలిపారు. మండలం లోని పల్లె పండుగ 2.0 లో భాగంగా ఉపాధి హామీ నిధులతో తీడ, కన్నూరుపాలెం గ్రామాల్లో నిర్మించనున్న సుమారు రూ.కోటి రూపాయలు సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ జగదీశ్వర రావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ అజెండా అని చెప్పారు. రోడ్ల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలు చేస్తున్నామన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, పింఛన్ల పెంపు కార్యక్రమాలు ఇప్పటికే అమలు చేశామని గుర్తు చేశారు. సంక్రాంతి అనంతరం అర్హులకు గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక నిధులు తీసుకుని రావడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తే మేము అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, జిల్లా తెలుగు పార్టీ ఉప అధ్యక్షుడు కాయల మురళీధర్, కశింకోట పిఏసీస్ అధ్యక్షుడు సిదిరెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి కృష్ణ, ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, మాజీ ఎంపీపీ కూండ్రపు రాము నాయుడు, కూటమి నాయకులు కూండ్రపు అక్కు నాయుడు, ఏం.ఎస్.ఎన్.చిరికి సన్యాసి నాయుడు, చూచుకొండ దుర్గా ప్రసాద్, కాండ్రేగుల సతీష్, కర్రి సత్యనారాయణ, దాడి నాగ రాజు, దొడ్డి నాగేశ్వర రావు, పంచాయతీ రాజ్ డీ.ఈ వేణుగోపాల్, మండల ప్రత్యేక అధికారి సుభాషిని, ఎంపీడీఓ చంద్ర శేఖర్ రావు, తహసిల్దార్ తిరుమలరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.

● జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



కలెక్టరేట్ /అనకాపల్లి సీ కే న్యూస్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 01 2026 న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ సామాజిక భద్రతా భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగా ఈ నెల డిసెంబర్ 31 బుధవారం రోజు నే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 31 బుధవారం ఉదయం 6 గంటల నుంచే జిల్లాలో అన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్థార న్నారు.ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేందుకు డిసెంబర్ 30న అవసరమైన నగదు డ్రా చేసేందుకు చర్యలు తీసుకో వాలనిడి.ఆర్.డి.ఎ.ప్రాజెక్ట్ డైరెక్టర్ శచి దేవి, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజుల వాణిలను ఆదేశించామన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శనివారం ఓ ప్రకటన ద్వార సూచించారు.

# పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ వేగవంతం చేయాలి.

● పునరావస కాలనీలలో మౌలిక వసతులను కల్పించాలి.

● జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



పాడేరు సీ కే న్యూస్ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ నీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్ నండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా పోలవరం ప్రాజెక్ట్ అధికారులతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ, తీసుకోవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు చూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు ప్యాకేజీ పంపిణీ విషయంలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులను అయోమయానికి గురిచేసే విధంగా ప్రకటనలు చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించుటను వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ తీసుకున్న లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ పోర్టల్ నందు పొందుపరచాలన్నారు. ప్రాజెక్ట్ యొక్క ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్ యొక్క కార్యాలయానికి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్యాకేజీ తీసుకొకుండా ఉన్న లబ్ధిదారులు అందుబాటులో లేనియెడల వారికి బంధుమిత్రుల ద్వారా సమాచారం అందించాలన్నారు. నిర్వాసితుల పునరావాస కాలనీలకు భూమి అందుబాటులో లేని యెడల భూసేకరణ చేపట్టాలన్నారు. గ్రామ సభలను నిర్వహించి నిర్వాసితుల నుండి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమర్థన తీర్మానం చేపట్టాలన్నారు. నిర్వాసిత కాలనీలో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో పోలవరం ప్రాజెక్ట్ పరిపాలనాధికారి వి. అభిషేక్ , ఐటీడీఏ రంపచోడవరం పివో బి. స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పిఓ సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు, పోలవరం ప్రాజెక్టు అధికారులు, పోలవరం ప్రాజెక్టు ముప్పు మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీట్కోహౌస్ లో దేవాలయం కోసం స్థలం పరిశీలించిన బీజేపీ నాయకులు.



చిలకలూరిపేట సీ కే న్యూస్ చిలకలూరిపేట నియోజకవర్గంలో 52 ఎకరాల్లో నిర్మించిన టీట్కో హౌస్ లో దేవాలయం లేదని త్వరలో వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించాలని బిజెపి నాయకులు స్థలాన్ని పరిశీలించి కమ్యూనిటీ స్థలం చుట్టూ కాషాయ జండాలు కరెంట్ స్తంభాలకు కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య,పోలూరి శ్యామోహన్ రావు తదితరులు పాల్గొన్నారు



# అవతార్ 4 - అవతార్ 5 అవసరం లేదు!



లెజెండరీ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అవతార్ 3 (ఫైర్ అండ్ యాష్) ఇటీవల విడుదలై మిశ్రమ సమీక్షలను అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికీ క్రిటిక్స్ ఈ సినిమాని రకరకాల కోణాల్లో విశ్లేషిస్తూనే ఉన్నారు. అవతార్ 1, అవతార్ 2 తరహాలోనే అవతార్ 3 పైనా చాలామంది చాలా రకాలుగా విశ్లేషిస్తున్నారు. కొందరు నెగెటివ్ గా కొందరు పాజిటివ్ గా, చాలా మంది కామెరూన్ ప్రతిభ చూపించిన కొన్ని సీన్ల గురించి, అసాధారణ సాంకేతిక విషయాల గురించి విశ్లేషిస్తూనే ఉన్నారు. తాజాగా ప్రఖ్యాత క్రిటిక్ కొలిడెర్ విశ్లేషణ ప్రకారం.. ఇకపై ఈ ఫ్రాంఛైజీలో కొత్త సినిమాలు అవసరం లేదు. ఇప్పటికే కథను ముగించేసాడు... అని అన్నాడు. ఇంకా అతడు విశ్లేషిస్తూ... కామెరాన్ ఆశయానికి ఫైర్ అండ్ యాష్ బలమైన నిదర్శనం... సినిమాటిక్ సరిహద్దులను దాటి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయడంలో, బ్లాక్‌బస్టర్ టెంప్లేట్‌ను తిరిగి ఆవిష్కరించడంలో లేదా ఇంత జాగ్రత్తగా కల్పిత ప్రపంచాన్ని నిర్మించడంలో ఏ దర్శకనిర్మాత కూడా కామెరూన్ అంత గొప్పవాడు కాదు. ది టెర్మినేటర్, ఏలియన్స్ ,టెర్మినేటర్ 2: జడ్జిమెంట్ డే , టైటానిక్ వరకు తన కెరీర్ అంతటా అతడు అదే చేశాడు. ప్రేక్షకులు ఏ కథ అయితే ఆకర్షించగలదని భావిస్తాడో దానిని అతడు పదే పదే విస్తరించాడు.

అవతార్‌తోను అతడు అదే చేసాడు. వలసవాదం, పర్యావరణ నిర్వహణ, కుటుంబ బంధాల గురించి ఒక విస్తృతమైన కథను చెప్పడానికి అవతార్ లను తయారు చేసాడు. అయితే కేవలం మూడు చిత్రాలతో ఇది సరిపోతుంది అన్నంతగా చూపించాడు. ప్రతిఘటన.. కుటుంబ ఉద్రిక్తత అన్నీ పూర్తిగా ఇప్పటికే చూపించాడు. నిజానికి అతడు అవతార్ సిరీస్ కి ఎండ్ కార్డ్ వేసినట్టుగా అనిపిస్తోంది. అతడు అవతార్ 3తో ముగింపును ఇచ్చేసాడు. ఇక కొత్త కొనసాగింపు దీనికి అనవసరం అని విశ్లేషించారు. ఈ మూడో భాగం ముగింపులో దీర్ఘకాలికంగా తవ్వడానికి అవసరమయ్యే ప్రశ్న లేదా పరిష్కారం కాని భావోద్వేగ థ్రెడ్ ఏదీ కనిపించడం లేదు. అందువల్ల కామెరూన్ నుంచి ప్రజలు మరొక సీక్వెల్‌ను కోరుకోవడం లేదు... అని కొలిడెర్ విశ్లేషించారు.పండోర ఇప్పుడు పూర్తిగా ఊహించిన ప్రపంచం. అది జీవించి ఉన్నట్లు స్పష్టంగా అనిపిస్తుంది. కానీ మూడు భాగాలలో చెప్పిన కథకు ఇప్పటికే దర్శకుడు ముగింపును ఇచ్చేసాడు. అవతార్ 4, అవతార్ 5 ఈ విశ్వాన్ని అంతగా విస్తరించవు.. గత రెండు భాగాల్లో విషయాలను భవిష్యత్ సినిమాలు రిపీట్ చేయలేవు. కామెరాన్ ఎప్పుడూ నిర్దేశించని ప్రపంచాలలోకి అడుగుపెడుతూనే ఉంటాడు. బహుశా ఇప్పుడు అతడు పండోరాను వదిలి వెళ్ళే సమయం ఆసన్నమైంది. కామెరూన్ విఫలమైనందున కాదు.. కానీ అతడు అవతార్‌ను ఇప్పటికే సాధ్యమైనంత లోతుగా చూపించేసాడు. ఇక చూపించడానికి ఏమీ లేనంతగా... అందుకే ఇక తదుపరి భాగాలు అవసరం లేదు! అని విశ్లేషించారు.

## మెగాస్టార్ తో మరో లెజెండ్ కలుస్తున్నారా?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో ఓ సినిమాకు రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే %-%మన శంకర వరప్రసాద్ గారు%-% షూటింగ్ పూర్తిచేసి చిరంజీవి రిలీవ్ అయిన నేపథ్యంలో బాబి కొత్త సినిమాను పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. చిరంజీవి కూడా వర ప్రసాద్ రిలీజ్ తో సంబంధం లేకుండా డేట్లు కూడా ఇచ్చేసారు. ఏక్షణమైనా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ఈ సినిమా షూటింగ్ తో పాటు వర ప్రసాద్ ప్రచారం, డబ్బింగ్ పనులు కూడా చిరంజీవి పూర్తి చేస్తారు. సంక్రాంతి తర్వాత ఎండలు పెరుగుతాయి. ఇంకా ముందు ముందు ఎండ తీవ్రత పెరుగుతుంది. ఈ క్రమంలో వేసవి రాకుండానే బాబి సినిమా లో తన పోర్షన్ పూర్తి చేయాలన్నది చిరు ప్లాన్. దీనిలో భాగంగా బాబి కూడా షెడ్యూల్స్ వేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఇందులో మాలీవుడ్ స్టార్ మోహన్ లాల్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు లీకైంది. ఇటీవలే బాబి..లాల్ని కలిసి ఆపాత్ర గురించి నేరేట్ చేయగా వెంటనే అంగీకరించారుట. చిరంజీవి సినిమా కావడంతో? నో చెప్పకుండా కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే వెండి తెరపై ఆ కాంబినేషన్ చూడటానికి రెండు కళ్లు సరిపోవనే చెప్పాలి. ఇద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. మాలీవుడ్ నటుడైనా మోహన్ లాల్ అంటే అభిమానించని తెలగు ప్రేక్షకులు ఉండరు. ఇక్కడా ఆయనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. %-%జనతా గ్యారేజ్%-% చిత్రంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరయ్యాడు. ఆ సినిమాతో మోహన్ లాల్ పై మాస్ ఇమేజ్ కూడా మొదలైంది. ఆ తరహా పాత్రలకు లాల్ పర్ఫెక్ట్ గా సూటవుతారన్నది తెలుగు ప్రేక్షకుల అభిప్రాయం. %-%గాండీవం%-% సినిమాతో మోహన్ లాల్ తొలిసారి తెలుగు సినిమా చేసారు. ఆ తర్వాత చాలా కాలానికి %-%జనతా గ్యారేజ్%-% లో కీలక పాత్రతో అలరించారు.

అనంతరం %-%మనమంతా%-% అనే చిత్రంలో నటించారు. మళ్లీ ఇంత కాలానికి చిరుతో తెరను పంచుకోవడానికి రెడీ అవుతున్నారు. మరి కంప్లీట్ స్టార్ కోసం బాబి ఎంత బలమైన పాత్ర రాసాడో చూడాలి. ప్రస్తుతం మోహన్ లాల్ మాతృ భాషలో బిజీగా ఉన్నారు. ఇప్పటికే -దృశ్యం 3 - షూటింగ్ పూర్తి చేసారు. జపాత్రియోట్- అనే మరో చిత్రలోనూ న టిస్తున్నారు. అలాగే -ఖలీపా- అనే చిత్రంలో గెస్ట్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రాలన్నీ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. %-%రామ్%-% అనే మరో చిత్రంలోనూ నటిస్తున్నారు. అయితే ఈ సినిమా సెట్స్ కి వెళ్లి నెలలు గడుస్తున్నా? ఇంకా షూటింగ్ దశలోనే ఉంది.



ఈషా రెబ్బా యొక్క నిర్మలమైన కొత్త పోర్ట్రెయిట్ హృదయాలను గెలుచుకుంది